
ముస్లింలు, క్రిస్టియన్లతో కలిసి భోజనం చేస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట ఎస్పీ కార్యాలయంలో ఆయుధ పూజ చేస్తున్న ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

మేళ్లచెర్వులో జమ్మిపూజలో పాల్గొన్న గ్రామస్తులు

మఠంపల్లి : పెదవీడులో శమీ పూజలో భక్తులు

ఘనంగా విజయదశమి

- సూర్యాపేటలో శమీ పూజలో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి
- ముగిసిన దుర్గామాత నవరాత్రోత్సవాలు, ఘనంగా శోభాయాత్ర, నిమజ్జనం

సూర్యాపేటలో పావురాలు ఎగురవేసి జమ్మి వేడుకలు ప్రారంభిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి, మాజీ ఎంపీ బడుగుల, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి

సూర్యాపేటటౌన్, అక్టోబర్ 13 : సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా విజయ దశమి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వరస్వామి, సంతోషిమాత, వేదాంత భజన మందిరం, అయ్యప్ప స్వామి, రామలింగేశ్వరస్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. సాయంత్రం వేంకటేశ్వరస్వామి ఆలయంతో పాటు జమ్మిగడ్డలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన శమి వేడుకల్లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదికపై నుంచి పావురాలు, బెలూన్‌లు గాల్లోకి ఎగురవేసి శుభాకాంక్షలు తెలిపారు. భక్తులు కోరికలను చీటిపై రాసి జమ్మి చెట్టుకు కట్టారు. సీఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి, మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, నాయకులు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

క్యాంప్ కార్యాలయంలో ఆయుధ పూజ

జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి కుటుంబ సమేతంగా ఆయుధ, వాహన పూజ చేశారు. పండుగ సందర్భంగా ముస్లింలు, క్రిస్టియన్లకు విందు ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పట్టణంలోని 7, 25వ వార్డుల్లో కనకదుర్గమ్మ విగ్రహాల వద్ద పూజలు చేశారు. కార్యక్రమంలో నార్కెట్‌పల్లి మాజీ ఎంపీపీ నరేందర్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిశోర్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఉప్పల ఆనంద్, మాజీ జడ్పీటీసీ జీడి భిక్షం, మాజీ ఎంపీపీ నెమ్మాది భిక్షం పాల్గొన్నారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో..

జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్, ఏఎస్పీ నాగేశ్వర్‌రావు, జనార్దన్‌రెడ్డితో కలిసి కలిసి దుర్గాదేవి, ఆయుధ పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో డీఎస్పీ రవి, ఏఆర్ డీఎస్పీ నరసింహ, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ వీర రాఘవులు, ఆర్ఐ నారాయణరాజు, ఆర్ఎస్ఐలు సురేశ్, సాయిరాం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.అదే విధంగా జిల్లా కేంద్రంలోని ఆయా వార్డుల్లో ఏర్పాటు చేసిన దేవి విగ్రహాల నిమజ్జనోత్సవాన్ని ఆదివారం ఉత్సవ కమిటీలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. 9వ వార్డులో ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ భవానీ మాలధారులకు అన్నదానం చేశారు.

- నేరేడుచర్ల : మండలంలోని విజయదుర్గ ఆలయంలో దేవి శరన్నవరాత్రోత్సవాలు ఆదివారం రాత్రి మగిశాయి. అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పట్టణంలోని ప్రధాన వీధుల్లో నిర్వహించారు. పటాకుల మోత, ప్రత్యేక నృత్యాలను చూడటానికి నేరేడుచర్ల, పాలకవీడు, గరిడేపల్లి మండలాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. శనివారం దసరా సందర్భంగా స్థానిక విజయదుర్గ, శివాయలం, విద్యానగర్‌లోని రామాలయంలో జమ్మిచెట్టుకు మొలుగు శ్రీనివాస శర్మ, ఉగ్రదండి శివప్రసాద్ శర్మ ప్రత్యేక పూజలు చేశారు.కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కొణతం ఆదిరెడ్డి, రాచకొండ రామకోటేశ్వర్ రావు, మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణ రెడ్డి, ఆకారపు వెంకటేశ్వర్లు, మాజీమార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, మాజీ ఎంపీపీ పారేపల్లి శేఖర్‌రావు ఉన్నారు.
- మేళ్లచెర్వు : మండల కేంద్రంలోని స్వయంభు శంభులింగేశ్వరస్వామి ఆలయంలో శమీ పూజ చేశారు. శివపార్వతుల ఉత్సవ విగ్రహాలలకు పూజలు చేసి రథసేవ నిర్వహించారు. మండల కేంద్రంలోని భూనీలా సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో శమీపూజ, గ్రామోత్సవం జరిగింది. ఆయా కార్యక్రమాల్లో అర్చకులు కొంకపాక శివవిష్ణువర్ధన్‌శర్మ, ధనుంజయశర్మ, నరగిరినాథుని రంగభట్టరాచార్యులు, శంభిరెడ్డి, గుజ్జుల కొండారెడ్డి, పోశం నర్సిరెడ్డి పాల్గొన్నారు.
- మఠంపల్లి : మండలంలోని మట్టపల్లి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం, బక్కమంతుల గూడెం, పెదవీడు, యాతవాకిళ్ల, రఘునాథ పాలెం గ్రామాల్లో కనకదుర్గమ్మ ఆలయాలు, మండపాల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.
- పాలకవీడు : మండలంలోని గుడుగుంట్ల పాలెం, జాన్‌పహాడ్ గ్రామాల్లో అమ్మవారి శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. మూసీఒడ్డు సింగారం గ్రామంలో మహిళలకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు.
- గరిడేపల్లి : మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో ముత్యాలమ్మ తల్లి గుడి వద్ద ఏర్పాటు చేసిన విజయదశమి వేడుకల్లో మాజీ జడ్పీటీసీ పెండెం శ్రీనివాస్‌గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పురోహితులు రాయప్రోలు శ్రీరామయ్యశర్మ నిర్వహించిన పూజల్లో చింతకాయల సైదులు, పిల్లుట్ల రామ్మూర్తి, గుండు రాఘవయ్య, దాసరి వెంకటేశ్వర్లు, షేక్ సైదాహుస్సేన్ పాల్గొన్నారు.
- కోదాడటౌన్ : పట్టణంలో దుర్గాదేవికి చక్రస్నానాలు, పూర్ణాహుతి, హోమాలు చేశారు. సాయంత్రం వేద పండితుడు వాసుదేవ శర్మ ఆధ్వర్యంలో షమీ పూజ నిర్వహించారు. అనంతరం అమ్మవారి చీర, లడ్డూ పాట ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యావేత్త కుందూరు జయపాల్‌రెడ్డి రూ.16 వేలకు లడ్డూను దక్కించుకున్నారు. అనంతరం బతుకమ్మ పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు ప్రదానం చేశారు. అదే విధంగా పట్టణంలోని నయానగర్‌లో ఏర్పాటు చేసిన అమ్మవారి శోభాయాత్రను ఆదివారం ఘనంగా నిర్వహించారు.
- హుజూర్‌నగర్/చిలుకూరు/సూర్యాపేట రూరల్/చివ్వెంల/పెన్‌పహాడ్/తిరుమలగిరి/నూతనకల్/అర్వపల్లి : పట్టణంలోని సాయిబాబా, రామాలలయాల్లో జమ్మి పూజల్లో ఈఓ కొండారెడ్డి, భక్తులు, పాల్గొన్నారు. చిలుకూరు మండలంలోని పలు గ్రామాల్లో శనివారం కనుకదర్గమ్మ అమ్మవారి విగ్రహాల ఊరేగింపును ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. అదే విధంగా దసరా సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. సూర్యాపేట మండల పరిధిలోని గ్రామాల్లో దసరా పండుగను ఘనంగా జరుపుకున్నారు. చివ్వెంల మండల కేంద్రంతో పాటు బండమీది చందుపట్ల, వట్టి ఖమ్మంపహాడ్, గుంజలూరు, జి తిర్మలగిరి, వల్లభాపురం, ఉండ్రుగొండ గ్రామాలు, తండాల్లో దసరా పండుగను అత్యంత ఘనంగా జరుపుకున్నారు. పెన్‌పహాడ్, తిరుమలగిరి మండలాల వ్యాప్తంగా దసరా పండుగ సందర్భంగా జమ్మి చెట్టుకు పూజలు చేసి, పటాకులు కాల్చారు. తిరుమలగిరి పాత గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గామాత శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ సతీశ్, ఎస్ఐ సురేశ్, నరోత్తంరెడ్డి, మూల వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. నూతనకల్ మండల కేంద్రంలో జరిగిన పూజల్లో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, ఆయా గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. అర్వపల్లి మండల వ్యాప్తంగా దసరా పండుగను ఘనంగా నిర్వహించారు.

సాయిబాబా పాదుకల ప్రదర్శన

- నడిగూడెం : దసరా సందర్భంగా మండలంలోని షిరిడీ సాయిబాబా మందిరంలో సమాధి ఉత్సవం నిర్వహించారు. భక్తులు బాబా పాదుకలను తలపై పెట్టుకొని మందిరం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. కార్యక్రమంలో సాయి సేవా సమితి అధ్యక్షుడు, పూజారి రాజశేఖర్ శర్మ, రేపాల పురుషోత్తం, మహేశ్, వందనపు సూర్యప్రకాశ్‌రావు పాల్గొన్నారు.

గరిడేపల్లిలో పూజలు చేస్తున్న భక్తులు


నూతనకల్ : మండలకేంద్రంలో దసరా ఉత్సవాల్లో పాల్గొన్న జనం

అర్వపల్లి : బొల్లంపల్లిలో జమ్మి చెట్టు వద్ద జనం సందడి

నేరేడుచర్ల : విజయదుర్గ ఆలయంలో జమ్మిచెట్టు వద్ద పూజ


హుజూర్‌నగర్‌లో జమ్మి చెట్టుకు పూజలు చేస్తున్న జనం


కోదాడలో : పాలపిట్టను దర్శించుకుంటున్న భక్తులు

చివ్వెంల : ఉండ్రుగొండ బొడ్రాయి వద్ద పూజలు చేస్తున్న గ్రామస్తులు

పెన్‌పహాడ్ : అనంతారంలో శమీ పూజలు చేస్తున్న గ్రామస్తులు

సూర్యాపేట : భవానీ మాలధారులకు అన్నదానం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ

నేరేడుచర్ల : దుర్గామాత శోభాయాత్రలో కళాకారుల ప్రదర్శన


తిరుమలగిరిలో దుర్గామాత శోభా యాత్ర నిర్వహిస్తున్న కమిటీ సభ్యులు భక్తులు

పాకలవీడు : జాన్‌పహాడ్‌లో కనకదుర్గాదేవి శోభాయాత్ర

కొత్త ఉపాధ్యాయులకు సన్మానం


మేళ్లచెర్వు : నూతన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న గ్రామస్తులు

మేళ్లచెర్వు, అక్టోబర్ 13 : ఇటీవల డీఎస్సీ ఫలితాల్లో మండల పరిధిలోని కందిబండ గ్రామానికి చెందిన పొనగండ్ల రమేశ్‌రెడ్డి, ముల్లగిరి రాజేశ్, అంబటి పూడి నవీన్ ఎస్జీటీలుగా, కందుల కోటయ్య పీజీటీగా ఉద్యోగాలు పొందారు. వీరిని విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మార్వో గోవర్ధన్, న్యాయవాది వెంకటరమణయ్య, అడ్వకేట్ లక్ష్మీనారాయణ, సైకాలజిస్ట్ వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండల పరిధిలోని పరెడ్డిగూడెం గ్రామానికి చెందిన అంబటి పద్మ ఇటీవల ప్రకటించిన డీఎస్సీ ఫలితాల్లో స్కూల్ అసిస్టెంట్‌గా బయోసైన్స్ టీచర్‌గా ఉద్యోగం సాధించింది. బీఆర్ఎస్ నాయకుడు, సర్వారం సొసైటీ చైర్మన్ వీరంరెడ్డి శంబిరెడ్డి ఆమెను సన్మానించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 6304222202.
NT-338782

CHANGE OF NAME
★I, Mohammad husamoddin (Old Names) S/o. Mohammad Ekramoddin, R/o.H.No.6-4-101, Street : Arfathpura, Mandal: KORATLA-505326, District Jagtial, Telangana, Have Changed My Name as MOHAMMAD HUSSAM UDDIN
NTK-325721

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు బాగా నచ్చిన సమాచారం కాదు మీకు నచ్చిన మాట్లాడండి... మీరు "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
సిద్దిపేట : 9182777626 | సిరిసిల్ల : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777630
మిర్యాలగూడ : 9182777059 | కొత్తగూడెం : 9182777636 | కొత్తపల్లి : 9182777630

బైక్ అదుపుతప్పి కాల్వలో పడి యువకుడు మృతి

మహేశ్ (ఫైల్)

గరిడేపల్లి, అక్టోబర్ 13 : మండలంలోని రాయినిగూడెం శివారులో శుక్రవారం రాత్రి బైక్ అదుపుతప్పి ఎన్ఎస్పీ కాల్వలో పడి యువకుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హుజూర్‌నగర్ మండలం లింగగిరి గ్రామానికి చెందిన తోకల మహేశ్(27) ఎల్అండ్‌టీ ఫైనాన్స్ కంపెనీలో మార్కెటింగ్ ఏజెంట్‌గా పని చేస్తున్నాడు. ఫైనాన్స్ పనిలో భాగంగా శుక్రవారం ఉదయం స్వగ్రామం నుంచి మునగాల మండల కేంద్రానికి తన బైక్‌పై వెళ్లి తిరిగి ఇంటికి వెళ్తుండగా గరిడేపల్లి మండలం రాయినిగూడెం గ్రామ శివారులో సుమారు రాత్రి 10గంటల సమయంలో బైక్ అదుపు తప్పి రోడ్డు పక్కన ప్రవహిస్తున్న ఎన్ఎస్పీ కాల్వలోకి దూసుకెళ్లింది. కాల్వలో పడగానే మహేశ్ తలకు తీవ్ర గాయాలు కావడంతో కొంత దూరం ప్రవాహంలో కొట్టుకుపోయి మరణించాడు. అయితే కుమారుడి మరణంపై అనుమానం ఉందని తండ్రి తోకల దుర్గయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చలికంటి నరేశ్ తెలిపారు.

బహుమతుల పంపిణీ

బహుమతులు అందిస్తున్న బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు అంజిగౌడ్

గరిడేపల్లి, అక్టోబర్ 13 : మండలంలోని పొనుగోడు గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చామకూరి అంజిగౌడ్ ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి సైదులు, గూడపూరి ప్రసాద్, నందిపాటి వేణు, సందీప్, రాము, మధు, శ్రీకాంత్ ఉన్నారు.

నడిగూడెం : మండల కేంద్రంలో దసరా పండుగను పురస్కరించుకొని కొల్లు పాపయ్య చౌదరి ఉన్నత పాఠశాలలో నడిగూడెం కబడ్డీ యూత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో విజేతలకు శనివారం బహుమతులు అందించారు. నడిగూడెం జట్టుకు ప్రథమ బహుమతి, శ్రీరంగాపురానికి రెండో బహుమతి దక్కింది.

దర్గారావు మృతికి నివాళి

దర్గారావు (ఫైల్)

పాలకవీడు, అక్టోబర్ 13 : బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు, రైతు సమన్వయ సమితి జిల్లా కమిటీ సభ్యుడు మలమంటి దర్గారావు శుక్రవారం రాత్రి మండలంలోని నల్లిగులగూడెం గ్రామంలో గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో అన్ని పార్టీల నాయకులు ఆయన భౌతికకాయానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారిలో బీఆర్ఎస్ జిల్లానాయకుడు కె.లక్ష్మీనర్సింహారెడ్డి, డీసీసీబీ జిల్లాకమిటీ సభ్యుడు దొండపాటి అప్పిరెడ్డి, బీఆర్ఎస్ పాలకవీడు, నేరేడుచర్ల మండలాధ్యక్షులు కిష్టిపాటి అంజిరెడ్డి, అరిబండి సురేశ్, మండల ప్రధాన కార్యదర్శి భూక్యా రవినాయక్, నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ ప్రకాశ్, మాజీ ఎంపీపీ గోపాల్, కాంగ్రెస్ మండలాధ్యక్షులు చినవెంకట్‌రెడ్డి, సుబ్బారావు, నాయకులు పసుపులేటి సైదులు, గౌస్, వెంకట్‌రెడ్డి, రాపోలు నవీన్, రాజేశ్, మాజీ ఎంపీటీసీలు లింగయ్య, వెంకటయ్య ఉన్నారు.

దసరా వేడుకల్లో ఘర్షణ

- సీఐ, ఎస్ఐతో పాటు పలువురికి గాయాలు, కేసు నమోదు

చిలుకూరు, అక్టోబర్ 13 : మండల పరిధిలోని బేతవోలు గ్రామంలో శనివారం రాత్రి ఘర్షణ జరిగి సీఐ, ఎస్ఐతో పాటు పలువురికి గాయాలయ్యాయి. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దసరా పండుగ సందర్భంగా కనకదుర్గమ్మ దేవాలయం వద్ద వీర్లదేవి చెరువులో తెప్పోత్సవం నిర్వహించారు. మాజీ సర్పంచ్ చంద్రకళ భర్త వట్టికూటిన నాగయ్య చెరువు వద్ద మూత్ర విసర్జన చేస్తుండగా అదే గ్రామానికి చెందిన రెమిడాల వినోద్ సెల్‌ఫోన్‌లో ఫొటోలు, వీడియో తీశాడు. నాగయ్య కుటుంబ సభ్యుడు నరేశ్ గమనించి ఫొటోలు ఎందుకు తీస్తున్నావని అడుగడంతో ఇద్దరి మధ్య గొడవ మొదలైంది. అక్కడే ఉన్న వినోద్ బంధువు ఏఆర్ కానిస్టేబుల్ వరకుమార్ కలుగచేసుకోవడంతో వాగ్వాదం కాస్తా పెద్దదైంది. ఈ నేపథ్యంలో వరకుమార్ నాగయ్యను తన్నడంతో ఘర్షణ తీవ్రమై ఇరువురి కుటుంబ సభ్యులు ఒకరి మీద ఒకరు దాడులకు పాల్పడ్డారు. దీంతో అక్కడే ఉన్న సీఐ రాము, ఎస్ఐ రాంబాబు, పోలీస్ సిబ్బంది ఇరు వర్గాలను చెదరగొట్టారు. కాసేపటికి నాగయ్య వర్గం మరలా ఆలయం లోపలికి ప్రవేశించడంతో ఇరువర్గాలు రాళ్లు, కర్రలు, పైపులతో పరస్పరం దాడులు చేసుకున్నారు. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి సీఐ, ఎస్ఐ లాఠీ చార్జి చేయగా.. ఘర్షణలో వారితో పాటు ఏఎస్ఐ వెంకటేశ్వర్లుకు గాయాలయ్యాయి. ఘటనా స్థలానికి డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి అదనపు సిబ్బందితో చేరుకొని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. రాత్రి మొత్తం గ్రామంలో పోలీస్ పికెట్ నిర్వహించారు. నాగయ్య, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఏఆర్ కానిస్టేబుల్ వరకుమార్‌తో పాటు అతడి తల్లి, ఏడుగురు కుటుంబ సభ్యులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

సాయిబాబా మృతి కేంద్ర ప్రభుత్వ హత్యే : సీపీఐ

నేరేడుచర్ల, అక్టోబర్ 13 : ప్రొఫెసర్ సాయిబాబా మృతి సాధారణ మరణం కాదని, కచ్చితంగా కేంద్ర ప్రభుత్వ హత్యేనని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు అన్నారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. ఎలాంటి సాక్ష్యాధారాలు లేకుండా నక్సలైట్లతో సంబంధం ఉందనే వంకతో 9 ఏండ్లు నాగ్‌పూర్ జైల్‌లో సాయిబాబాను ఉంచి చిత్రహింసలకు గురి చేశారన్నారు. ఆయన ఆరోగ్యంపై నిర్లక్ష్యం వహించడం వల్లే మృతి చెందాడని ఆరోపించారు. ఎల్లబోయిన సింహాద్రి, రావుల సత్యం, ఏ లక్ష్మి, శ్రీను, వెంకన్న, జానయ్య ఉన్నారు.

నూతనకల్ : ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ జీన్ సాయిబాబాకు ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ఆదివారం ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, పెద్దింటి రంగారెడ్డి, దగ్గుల మల్లయ్య, క్రాంతికుమార్, పులుసు సోమయ్య, చీమల సోమయ్య, కూసు ఉప్పులయ్య, పరమేశ్ తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం

నేరేడుచర్ల అక్టోబర్ 13 : పట్టణానికి చెందిన గుండు కార్తీక్‌కి ఆదివారం నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రూ.30వేలు ఆర్థికసాయం చేశారు. చిన్నతనం నుంచే మూగ, చెవిటి అంగవైకల్యంతో జన్మించిన కార్తీక్ ఇటీవలే ఆపరేషన్ చేయించుకోని ఇంటికి రావడంతో వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థికసాయం చేసినట్లు లయన్స్ క్లబ్ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో రామస్వామి, ప్రభాకర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, సభ్యులు ఉన్నారు.

అనంతగిరి గుట్టను పర్యాటక కేంద్రంగా చేయాలి : సుధీర్

కోదాడటౌన్, అక్టోబర్ 13 : అనంతగిరి గుట్టను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావును పట్టణానికి చెందిన ఎన్ఆర్ఐ జలగం సుధీర్ కోరారు. అమెరికా పర్యటనలో ఉన్న మంత్రిని ఆదివారం ఆయన న్యూయార్క్ నగరంలో కలిసి మాట్లాడారు. దీంతో మంత్రి సానుకూలంగా స్పందించినట్లు సుధీర్ పేర్కొన్నారు.

రతన్ టాటాకు నివాళి

కోదాడ రూరల్, అక్టోబర్ 13 : పట్టణంలోని అనంతగిరి రోడ్డులో గల పబ్లిక్ క్లబ్ ప్రాంగణంలో మాజీ డీసీసీబీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు అధ్వర్యంలో ఆదివారం భారతదేశ వ్యాపార దిగ్గజం రతన్‌టాటాకు నివాళి అర్పించారు. కార్యక్రమంలో చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, పందిరి నాగిరెడ్డి, రామయపూడి వెంకటేశ్వరావు, డాక్టర్ సుబ్బారావు, రామారావు, డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

చివ్వెంల, అక్టోబర్ 13 : మున్సిపాలిటీ పరిధిలోని దురాజ్‌పల్లి వద్ద రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని ఉండ్రుగొండకు చెందిన పల్లేటి సతీశ్, మదాసు రాజు వ్యక్తిగత పని నిమిత్తం బైక్‌పై సూర్యాపేటకు వెళ్తున్నారు. దురాజ్‌పల్లి వద్దకు రాగానే గుర్తు తెలియని వాహనం వెనుక నుంచి ఢీ కొట్టడంతో ఇద్దరు యువకులకు గాయాలయ్యాయి. స్థానికులు గమనించి క్షతగాత్రులను చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించారు.

వివాహ పరిచయ వేదిక ఏర్పాటు అభినందనీయం

సూర్యాపేటటౌన్, అక్టోబర్ 13 : వివాహ పరిచయ వేదిక ఏర్పాటు అభినందనీయమని ఆరాధ్య ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ తౌడోజు శ్రీకాంత్‌రాజ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కిరాణ ప్యాన్సీ మార్చంట్ అసోసియేషన్ భవనంలో విశ్వకర్మ సంక్షేమ సేవా సమితి నాగవల్లి బ్రహ్మయ్య అధ్యక్షతన హైదరాబాద్ సంస్థతో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత వివాహ పరిచయ వేదికలో ఆయన పాల్గొని మాట్లాడారు.